క్లుప్తంగా

మంత్రి కేటీఆర్‌ను కలిసిన భూపాల్‌రెడ్డి



మంత్రి కేటీఆర్‌తో భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి మంగళవారం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా తనకు అవకాశం ఇచ్చినందుకు మర్యాదపూర్వకంగా మంత్రి కేటీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాయికోడ్(అందోల్) మండల పరిధిలోని జంఝి గ్రామ గొల్ల కురుమ సంఘం నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో కురుమ సంఘం భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలానికి సంబంధించిన పట్టా సర్టిఫికెట్ అందించడంతో పాటు భవన నిర్మాణానికి రూ.10లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి సర్పంచ్ విఠమ్మ, కురుమ సంఘం నాయకులు రత్నారెడ్డి, శ్రీకాంత్, రమేష్, పీర్‌గొండ, మాణిక్‌గొండ, మల్గొండ, విఠల్, మల్లన్న, హన్మగొండ, అంజన్న, శివరాజ్, రాములు, విఠల్, మల్లప్ప, సంగన్న, నర్సింలు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం



పనులకు శంకుస్థాపన చేస్తున్న చింతా ప్రభాకర్

కంది(సంగారెడ్డి): రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ విమలావీరేశం, ఎంపీపీ సరళాపుల్లారెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ లక్ష్మన్‌గౌడ్, ఉపసర్పంచ్ ఖాజా ఖురైషి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

జహీరాబాద్: పట్టణంలోని ఉత్తమ్‌నగర్ (ఆర్టీసీ) కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం క్యాంపు కార్యాలయంలో కాలనీవాసులు ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల మధ్యలో నిలుస్తోందన్నారు. దీంతో కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు శ్యామ్, గోపాల్, శ్యాంసుందర్, పవన్, సంగమేశ్వర్, రాములు, నారాయణ పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుడు ఔష మల్లేశం కుటుంబాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం పరామర్శించి రూ.2 లక్షలు బీమా చెక్కు అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నర్సింహులుయాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, రవికిరణ్, నర్సింహులు, రమేష్, ఉప సర్పంచ్ శైలజ పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం సీఐగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న నయీముద్దీన్‌ను మంగళవారం స్థానిక నాయకులు సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు వేణుపాల్‌రెడ్డి, బీరప్పలతో పాటు నాయకులు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం



సమస్యలను వివరిస్తున్న సభ్యుడు

- సమస్యల పరిష్కరించాలని డిమాండ్
- వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పట్టించుకోవడంలేదని సభ్యులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీపీ ప్రవీణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు నివేదికలను సభకు వివరించారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ మండలంలో తీవ్రంగా ఉన్న కాలుష్య సమస్య పరిష్కరించాలని పీసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వాపోయారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేయాలని సభ్యుడు నాగేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామాల్లోని గొర్లు, మేకలు మేతకు అడవుల్లోకి వెళ్తుంటే ఫారెస్టు అధికారులు అడ్డుకోవటం సరైందికాదన్నారు. అదేవిధంగా కోతుల బెడద తీవ్రంగా ఉండటంతో వాటిని నివారించేవిధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు అధికారులను కోరారు. మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సభ్యురాలు పార్వతమ్మ రెవెన్యూ అధికారులకు సూచించారు. బొంతపల్లి, గుమ్మడిద, అనంతారం, మంబాపూర్ గ్రామాల పరిధిలో ఉన్న రసాయన పరిశ్రమల నుంచి రాత్రి సమయంలో వ్యర్థ పదార్థాల ఘాటు వాసనలు వస్తున్నాయని ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్‌తో పాటు సభ్యులు పీసీబీ ఈఈకి వివరించారు. పరిశ్రమల యజమాన్యాలు రాత్రి సమయంలో కాలుష్య జలాలను బయటకు వదిలేస్తుండటంతో బొంతపల్లిలోని అలుకచెరువు కాలుష్య జలాలతో నిండిపోయిందని సభ్యుడు నాగేందర్‌గౌడ్ వివరించగా స్పందించిన పీసీబీ ఈఈ కుమార్‌పాఠక్ పరిశ్రమల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుమ్మడిదలలో ఆర్టీసీ బస్‌పాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆర్టీసీ అధికారి పోచయ్య తెలిపారు. సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సభలో దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, వైస్‌ఎంపీపీ మంజుల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజలకు 24 గంటలు సేవచేస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు భరోసా అందిస్తూ, ఇంట్లో సంక్షేమం ఇంటి ముంగిట అభివృద్ధి లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సంక్షేమ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాబోయే మూడు నెలల్లో దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ, అర్హులైన నిరుపేదలకు 75 గజాల ఇళ్ల స్థలం లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. దళిత బంధు రెండో విడతగా నియోజకవర్గానికి 1100 యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఈ నెలలో ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ జగదీష్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చారి, జెడ్పీటీసీలు సుధాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలితసోమిరెడ్డి, పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన కీర్తనకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.1.50లక్షల విలువచేసే ఎల్‌ఓసీ పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కీర్తన కుటుంబ సభ్యులకు అందించారు. జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్: కంగ్టి మండలం ముకుంద్ తండాకు చెందిన వెంకట్‌నాయక్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. మాజీ జెడ్పీటీసీ సర్దార్‌నాయక్, సర్పంచ్ సురేఖ వెంకట్, నాయకులు లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

ఎంపీ బీబీ పాటిల్‌ను కలిసిన తన్వీర్



ఎంపీ పాటిల్‌ను సన్మానిస్తున్న తన్వీర్

జహీరాబాద్: ఎంపీ బీబీ పాటిల్‌ను రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎండీ తన్వీర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పదవిని పొందినందుకు గాను కృతజ్ఞతగా ఎంపీని తన్వీర్ సన్మానించారు.

15న బీసీల రాజకీయ ప్లీనరీ

సంగారెడ్డి అర్బన్: బీసీలకు రాజకీయ అధికారమే లక్ష్యంగా ఈ నెల 15న హైదరాబాద్‌లో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహించనున్న సందర్భంగా మంగళవారం సంగారెడ్డిలోని తార కళాశాలలో బీసీ సంక్షేమ, యువజన, విద్యార్థి సంఘాల జిల్లా నేతలతో కలిసి ప్లీనరీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుకురీ జగదీష్, బీసీ యువజన సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైకోటి రాజు, నాయకులు శ్రీకాంత్, హరీష్, జైపాల్, గౌతం, అఖిల్ పాల్గొన్నారు.

కాలుష్యంపై డాక్యుమెంటరీ

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఖాజీపల్లి పారిశ్రామికవాడలో పరిధిలోని గ్రామస్తులపై కాలుష్యం ప్రభావాన్ని తెలుసుకునేందుకు మంగళవారం జర్మనీకి చెందిన ఓ బృందం డాక్యుమెంటరీ చిత్రీకరించింది. అనంతరం పారిశ్రామికవాడలో జలాలను పరిశీలించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వీడియోలో చిత్రీకరించారు. బృందం వెంట ఎంపీటీసీ భార్గవ్ ఉన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

కంది(సంగారెడ్డి): మండల పరిధిలోని మామిడిపల్లిలో పల్లెప్రకృతి వనం స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను రెవెన్యూ అధికారులు కూల్చివేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ విశ్వప్రసాద్, ఎంపీఓ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ స్వామి పాల్గొన్నారు.

బోనాలకు ఏర్పాట్లు

పటాన్‌చెరు టౌన్: ఈ నెల 13న నిర్వహించనున్న బోనాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నామని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గోనెబస్తీ, ముదిరాజ్ బస్తి, సీతారాంపురం, బండ్లగూడ భూపాల్‌రెడ్డి కాలనీలోని సాయిగణేష్ కాలనీలోని పోచమ్మ దేవాలయం ఆవరణల్లో పారిశుధ్య పనులు చేయించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ శివకుమార్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ధర్నా

హత్నూర (సంగారెడ్డి): మండలంలోని కోడిపక శివారులో ఉన్న డైమండ్ హచరిస్ పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు, పరిశ్రమ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి నాగరాజు ఆధ్వర్యంలో పోలవరం పరిశ్రమ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పరిశ్రమ కార్మికులకు 4 నెలలుగా వేతనాలు పూర్తిస్థాయిలో చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పరిశ్రమ యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు లింగం, బడేశా, సహాయ కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్, కార్మికులు పాల్గొన్నారు.

ప్రహరీకి స్థలం పరిశీలన

నారాయణఖేడ్: పట్టణంలోని దర్గా మసీదు సమీపంలోని ముస్లిం శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నాలుగు నెలల క్రితం నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ప్రహరీ నిర్మించే స్థలాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ రుబీనానజీబ్ పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మునిపల్లి(అందోల్): కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. మంగళవారం మండలంలోని చీలపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి దామోదర రాజనర్సింహ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఝరాసంగం: సమ్మె చేస్తున్న కార్మికులు

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మంగళవారంతో ఆరో రోజుకు చేరుకుంది. సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పీఆర్సీ ప్రకారం కార్మికులందరికీ రూ.19000 వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.

కంది(సంగారెడ్డి): గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కందిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు మల్లేశం, విర్రాజు, సతీష్, కిరణ్, గ్రామపంచాయతీ కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

నారాయణఖేడ్: మండల పరిధిలోని మూడుగుంటల చౌరస్తా–సంజీవన్‌రావుపేట్ మధ్య ఉన్న సల్పలవాగుపై రూ.2.50కోట్లతో రెండేళ్ల క్రితం వంతెనను నిర్మించారు. వంతెనకు ఇరుపక్కలా మట్టి రోడ్డు, లోయ ఉండటంతో మట్టిరోడ్డును తారురోడ్డుగా మార్చేందుకు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ పనులకు ఇటీవల రూ.60లక్షలు మంజూరయ్యాయి. దీంతో రోడ్డును ఇటీవలే నిర్మించగా రోడ్డుకు ఇరువైపులా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఇనుపపైపులను ఏర్పాటు చేస్తున్నారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

ఝరాసంగం(జహీరాబాద్): జనాభా నియంత్రణ అందరి బాధ్యత అని వైద్యాధికారి రమ్య అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఝరాసంగంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రపంచ జనాభా దినోత్సం సందర్భంగా న్యాల్‌కల్, మిర్జాపూర్(బీ)లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు స్వేతప్రియ, నరేందర్, వైద్య సిబ్బంది శ్యామల, మార్త, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాన్ని నిలిపి వేయాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో వాటర్‌ట్యాంక్ వద్ద నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ మాజీ ఉపసర్పంచ్ పర్సా శ్యాంరావు ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మాన్‌నగర్‌లో ఇళ్ల మధ్యలో వాటర్‌ట్యాంక్‌కు ఆనుకొని మరుగుదొడ్లను నిర్మించడం ద్వారా తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందన్నారు. దీంతో మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కుపై అవగాహన తప్పనిసరి

వట్‌పల్లి(అందోల్): ఓటు హక్కు వినియోగంపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని అందోల్–జోగిపేట ఆర్డీఓ పాండు అన్నారు. మంగళవారం అందోల్ తహసీల్దారు కార్యాలయ ఆవరణలో భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం మాక్ ఈవీఎంల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. 50 రోజులపాటు ఈవీఎంల ప్రదర్శన ఉంటుందన్నారు. అందోల్ డిప్యూటీ తహసీల్దార్ మధుకర్‌రెడ్డి, ఎలక్షన్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీఏఓ స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని రాస్తారోకో

హత్నూర(సంగారెడ్డి): ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మండలంలోని సిరిపురంలో మంగళవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ మండల పరిషత్ పాఠశాలలో 125 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ 5 మంది ఉపాధ్యాయుల్లో ఒకరిని మూడేళ్ల క్రితం డిప్యూటేషన్‌పై వేరే పాఠశాలకు పంపించారన్నారు. మిగతా నలుగురు ఉపాధ్యాయుల్లో ఒకరు సెలవులో ఉండగా మరో ఉపాధ్యాయురాలిని చుట్టుపక్కల గిరిజన తండా పాఠశాలకు పంపిస్తున్నారని తెలిపారు. మిగతా ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాలలో విద్యార్థులకు సరైన విద్యాభ్యాసం చెప్పలేక తీవ్రంగా నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసనలు



మునిపల్లి: నిరసన తెలుపుతున్న నాయకులు

వట్‌పల్లి(అందోల్): ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని కేరూర్ గ్రామంలో ఎమ్మెల్యే పొలాల వద్దకు వెళ్లి ఉచిత కరెంట్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రైతులతో మాట్లాడారు. వరం చైర్మన్ వీరారెడ్డి, నాయకులు బస్వరాజ్, సత్యమయ్యగౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నర్సింహులు యాదవ్, సర్పంచ్ నర్సింహులు, ఉప సర్పంచ్ శైలజ, రైతులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ మండిపడ్డారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే కాంగ్రెస్‌కు ఏడుపు ఎందుకని ధ్వజమెత్తారు.

మునిపల్లి(అందోల్): రైతులను కించపర్చే విధంగా మాట్లాడడం సరికాదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెద్దలోడి వడ్ల విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. నాయకులు నర్సింహులు, రాములు, మానయ్య, నాగరాజుగౌడ్, చంద్రయ్యతో పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాతబస్తీలో బీజేపీ ఎంపీ బండి సంజయ్ జన్మదినం సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 150మంది నిరుపేద మహిళలకు బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ సాయికిరణ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

- రాజుకు సన్మానం

జిన్నారం(పటాన్‌చెరు): ఈ నెల 9న చోటుచేసుకున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాద ఘటనలో మండలంలోని బొల్లారానికి చెందిన రాజు పలువురి ప్రాణాలను కాపాడాడు. ఈ సందర్భంగా మంగళవారం రాజును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి ఘనంగా సన్మానించారు.

- గిరిజన సమాఖ్య వర్కింగ్ ప్రసిడెంట్‌గా వినాయక్‌పవార్

జహీరాబాద్: అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌గా జహీరాబాద్‌కు చెందిన వినాయక్ పవార్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు గోగులోతు వెంకన్న నాయక్ నియామకపత్రం అందజేశారు.

- అభివృద్ధి పనుల పరిశీలన

సదాశివపేట (సంగారెడ్డి): సదాశివపేట పట్టణంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం డిపార్ట్ ఆఫ్ ఇంజనీర్స్ కంట్రోల్ ఏజెన్సీ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరప్రతాప్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్స్ మున్సిపల్ రాజేష్, అధికారులు పాల్గొన్నారు.

- సమస్య పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీకాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఎంఐజీకాలనీలో జలమండలి అధికారులతో కలసి ఆమె పర్యటించారు. అనంతరం కాలనీలోని రేణుకఎల్లమ్మ ఆలయంలో నిర్వహించనున్న బోనాల పండగకు రూ.25వేలు విరాళంగా అందజేశారు.

- మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన ప్రభుగౌడ్‌ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావుగౌడ్ సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు ప్రతాప్ లింగగౌడ్, సంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు నక్క నాగరాజుగౌడ్, అనురాధగౌడ్, చక్రవర్తిగౌడ్, ప్రశాంత్‌గౌడ్, వీరేశంగౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): బోనాల ఉత్సవాల్లో నీలం మధు



అందోల్: బోనమెత్తుకున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్



కందిలో..

జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపు డప్పు చప్పుళ్లతో పోతురాజుల విన్యాసాల మధ్య వైభవంగా సాగింది. బోనాల ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.



పటాన్‌చెరు: బోనాల ఊరేగింపులో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. చంద్రారెడ్డి -9912220353
కె. సంగారెడ్డి -9010294400